క్లుప్తంగా

భోగేశ్వరాలయంలో జిల్లా కలెక్టర్ పూజలు



కుంకుమార్చన పూజలు చేస్తున్న జిల్లా కలెక్టర్

గడివేముల: మండల పరిధిలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గా భోగేశ్వరాలయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి సోమవారం పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ ఈఓ రామానుజన్ స్వాగతం పలికారు. భోగేశ్వరునికి, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను స్థానిక మండపంలో వేద ఆశీర్వచనం చేయించి స్వామి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎస్ఐ నాగార్జున రెడ్డి తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



కూలీలతో మాట్లాడుతున్న నాయకుడు నాగన్న

ఓర్వకల్లు : అంబేడ్కర్ స్ఫూర్తితో మతోన్మాదాన్ని ఎదుర్కొని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కేవీపీఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న పిలుపునిచ్చారు. సోమవారం గుట్టపాడు వద్ద జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలోనే అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఏ రాము, లక్ష్మన్న, స్థానికులు మధు, మురళీమోహన్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీడీ

సి.బెళగల్: మండల కేంద్రం సి.బెళగల్లోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లను మండల ప్రత్యేకాధికారి, జిల్లా మత్స్యశాఖ డీడీ రంగనాథబాబు తనిఖీ చేశారు. హాస్టళ్ల పరిసరాలు, విద్యార్థుల నివాస గదులను పరిశీలించారు. అనంతరం స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడ విద్యార్థుల వసతి, సౌకర్యాలపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డీడీ వెంట ఎంపీడీఓ రాణెమ్మ ఉన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

కోడుమూరు రూరల్: ప్రజలు వేసవిలో సంభవించే అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోడుమూరు జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం కోడుమూరు అగ్నిమాపక కేంద్రంలో ఎస్ఐ మహబూబ్ దౌలత్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డా.ఆంధ్రయ్య, సిబ్బందితో కలిసి ప్రమాద నివారణ కరపత్రాలు విడుదల చేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ విధుల నిర్వహణలో భాగంగా అగ్నిప్రమాదాల నివారణకు సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.



సి.బెళగల్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలలో ఎస్ఐ తిమ్మారెడ్డి, తదితరులు



కర్నూలులో బాబాసాహెబ్ చిత్రాపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీలు



గార్గేయపురం వసతి గృహంలో కేకు కట్ చేసి విద్యార్థులకు తినిపిస్తున్న దృశ్యం



ఓర్వకల్లులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత



నన్నూరు దళితవాడలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

- ఊరూరా అంబేడ్కర్ జయంతి
- ప్రజాసంఘాలు, అధికారుల ఆధ్వర్యంలో నివాళి

కోడుమూరు రూరల్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం గూడూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని విగ్రహానికి గూడూరు మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లక్ష్మన్న, మాజీ జెడ్పీటీసీ ఎల్.వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కర్నూలు మండల ఉపాధ్యక్షులు నెహమియ్యా, కౌన్సిలర్లు కుమార్, మద్దిలేటి, కిశోర్, పార్టీ మండల అధ్యక్షులు రామాంజినేయులు, మోహన్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

☛ కోడుమూరులోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి కోడుమూరు జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచు కురువ మాదులు, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డిలు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు, నాయకులు రవికుమార్‌రెడ్డి, మల్లారెడ్డి, బోరెల్లి సోమన్న తదితరులు పాల్గొన్నారు.



కోడుమూరులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, నాయకులు

☛ కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

☛ కోడుమూరు గ్రామ సర్పంచు భాగ్యరత్న, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులతో కలిసి అంబేడ్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, అంబేడ్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

సి బెళగల్: మండలంలోని సి.బెళగల్, పలుకుదొడ్డి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆపార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, మండల మండల నాయకులతో కలిసి అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. సి.బెళగల్ బస్టాండ్ ఆవరణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శులు మద్దిలేటి, గోపాల్, వెంకటేష్, సర్పంచ్ పాండురంగన్న, సీబీ గోవిందరెడ్డి, సీబీ తులసిరెడ్డి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



సి.బెళగల్‌లో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వాడవాడలా జయంతి వేడుకలు

స్థానిక పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాణెమ్మ, అధికారులు అంబేడ్కర్ జయంత్సోవాలలో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ పురుషోత్తం, ఆర్ఎస్ డీటీ వేంకటేశ్వర్లు, వీఆర్వోలు ఇతర అధికారులతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సి.బెళగల్ బస్టాండ్ ఆవరణలో ఎస్ఐ తిమ్మారెడ్డి, సర్పంచ్ పాండురంగన్న, నాయకులు, కుల సంఘాల నేతలు,సభ్యులతో కలిసి వేడుకలను నిర్వహించారు.

గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి..

కర్నూలు(రూరల్):కర్నూలు మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు ప్రసన్న కూమర్, గూడురు జెడ్పీటీసీ సభ్యులు పి.మౌలాలి, ఎంపీడీఓ రఘునాథ్‌తో కలసి అంబేడ్కర్ చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

☛ పంచలింగాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ప్రధన కార్యదర్శి ముప్పాసాని సూధకర్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ లో అంబేడ్కర్‌ని జయంతిని నిర్వహించారు.

☛ గార్గేయపురంలో బాలుర వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి డి.సి.మదారి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

☛ గార్గేయపురం గ్రామంలో నేషనల్ హైవే 340 సి. రహదారి వంతెన వద్ద గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఏ.పి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామక్రిష్ణ పాల్గొన్నారు.



గూడూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ సతీష్, మునిసిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు

చదువు, వైద్యంకు సహకరిస్తా – డాక్టర్ ఆదిమూలపు సతీష్

పులకుదొడ్డిలో డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పేదల చదువులకు, వైద్య సేవలకు అధికారం లేకపోయినా సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. పేదలు తమ పిల్లల చదువుల అవసరాలను, వైద్య సమస్యలను తనదృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా ప్రతి ఒక్కకీకి సహకారం అందిస్తానన్నారు. అనంతరం గ్రామస్తులు డాక్టర్ సతీష్, మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి లను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

రాజ్యాంగ నిర్మాతకు నివాళి

పాణ్యం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ సుబ్రమణ్యం, కోటయ్య, మండల వ్యవసాయ అధికారి జయప్రకాష్‌రెడ్డి, ఏపీఓ శేషన్న, వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్, సమాజ్‌పార్టీ నంద్యాల అధ్యక్షుడు పెరగు శివకృష్ణయాదవ్, దత్తు, తదితరులు నివాళులర్పించారు.

☛ పాణ్యం ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రటానికి గజమాల వేసి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం బస్టాండ్‌లో యువకులు విన్యాసాలు చేస్తూ అలరించారు. అక్కడి నుంచి ఎంపీడీఓ కార్యాలయం వద్దకు వెళ్లి విగ్రహానికి నివాళులర్పించారు.

☛ పాణ్యం, మద్దూరు గ్రామపంచాయతీల్లో మహిళా కార్మికులకు పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ప్రవీన్‌కుమార్, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, ఎంఈఓలు కోటయ్య, సుబ్రమణ్యం, సొసైటీ సభ్యులు దత్తు, మద్దూరు మాజీసర్పంచ్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

☛ పాణ్యంలోని ఎస్సీ వసతి గృహంలో ఎస్సీ మానిటరింగ్ సెల్ సభ్యుడు దానం, వార్డెన్ సాగర్, బాబు తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

☛ పాణ్యంలోని ఎస్సీ కాలనీ మహిళలు అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి ఆర్పించారు.

☛ పాణ్యం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిపారు. డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్‌రెడ్డి , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



బిలకలగూడూరులో రాజ్యాంగ నిర్మాత చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

☛అలాగే పాణ్యం మండల పాస్టర్ అసోషియేషన్ తరుపున అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిపారు. సభ్యులు సునీల్, ఏసన్న, పురుషోత్తం, సుందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గడివేముల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ చంద్రశేఖర్ , పంచాయతీ కార్యదర్శులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిలకలగూడూరు గ్రామంలో ఎస్ఏ రఫిక్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగార్జున రెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ జయంతి వేడుకలను నిర్వహించారు.

☛ మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి ఎంపీడీఓ నాగేశాచలరెడ్డి, సిబ్బంది పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

☛ చిన్నటేకూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల ఐఐటీ, మెడికల్ అకాడమీలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అకాడమి డైరెక్టర్ ఉమామహేశ్వర్ప అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓర్వకల్లులో విగ్రహావిష్కరణ

ఓర్వకల్లు : స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం పలు అంశాలలో ప్రతిభ చూపిన బాలికలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, బాలబాలికల వసతి గృహాల సంక్షేమ అధికారులు ప్రమీల, సుంకన్న, టీటీడీ పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

☛ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, కార్యాలయ పరిపాలనాధికారి వెంకటరమణయ్య, ఈఓఆర్డీ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

☛ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు గుండంపల్లె మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరిత పాల్గొని, అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

☛ మండలంలోని కాల్వబుగ్గ వద్ద గల సురభి గోశాలలో గోశాల నిర్వాహకులు బి.కె. నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సుంకిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, గోపా.రమణారెడ్డి, శంకరయ్య, శేఖరప్ప, రోళ్లపాడు నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం యువతకు ఆదర్శం

కల్లూరు: అంబేడ్కర్ జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శమని జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి అన్నారు. సోమవారం ఉలిందకొండలోని సాంఘిక సంక్షేమ బాలికల ఎస్సీ వసతి గృహంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ సీఈఓ ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాసేపోగు సుంకులమ్మ, ఎంపీడీఓ నాగేశాచలరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ నాగేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి

☛ మండలంలోని నన్నూరు గ్రామంలో పెద్ద మునిస్వామి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు స్థానిక నాయకులు బి.విశ్వేశ్వరరెడ్డి, ఎల్‌వీసీ మద్దయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేడ్కర్ చిత్రపటాన్ని స్థానిక అంబేడ్కర్ భవనం నుంచి స్థానిక బంగ్లా బస్టాండ్ వరకు ఊరేగించారు.

☛ నన్నూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి కౌసల్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

వాడ వాడాల అంబేడ్కర్ జయంతి

కల్లూరు: కల్లూరు అర్బన్ 30వ వార్డు శరీన్‌నగర్, 32వ వార్డు ముజఫర్‌నగర్‌లలో అంబేడ్కర్ జయంతిని కేవీపీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

☛ కల్లూరు అర్బన్ 28వ వార్డు లక్ష్మీపురం గ్రామంలో ఎస్సీ యువకులు ఓపెన్ టాప్ జీపు, రెండు ట్రాక్టర్లకు అంబేడ్కర్ చిత్ర పటానికి కట్టుకుని గ్రామంలో ఊరేగింపు చేపట్టారు.

☛ పర్ల గ్రామంలో అంబేడ్కర్ చిత్ర పటాన్ని పూల బండితో గ్రామంలో ఊరేగించారు.

మేయర్ క్యాంపు కార్యాలయంలో..

కల్లూరు అర్బన్ గణేష్ నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలోనాయకులు వెంకటస్వామి, వెంకటరమణ,అయ్యస్వామి ,లక్ష్మిపతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు(రూరల్): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధరురుజేమ్స్ ఆధ్వర్యంలో నాయకులు అంబేడ్కర్ చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, కర్నూలు పట్టణ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కేతఃసత్యం పాల్గొన్నారు.



పర్ల గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మహిళలు



మేయర్ క్యాంపు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాణ్యంలో బాబాసాహెబ్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉసేన్‌బీ, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్



పాణ్యం బస్టాండ్‌లో యువకుల ఉత్సాహం



పాణ్యంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీవల్లెలాంబదేవికి కోట్ల హర్ష ప్రత్యేక పూజలు

కోడుమూరు రూరల్: కోడుమూరులో వెలసిన శ్రీవల్లెలాంబదేవి అమ్మవారికి సోమవారం సాయంత్రం కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వారు వెంకటగిరి శ్రీగిడ్డాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కోడుమూరు జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్టారెడ్డి, మాజీ ఉపసర్పంచు ప్రవీణ్‌కుమార్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, లింగన్న, శివరాముడు తదితరులు పాల్గొన్నారు.



శ్రీవల్లెలాంబదేవికి పూజలు నిర్వహిస్తున్న కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

వైభవంగా బీరప్ప దేవర

సి.బెళగల్: మండల పరిధిలోని మారందొడ్డి గ్రామంలో బీరప్ప స్వామి దేవర ఉత్సవాలు ఘనంగా సాగాయి. సోమవారం తుంగభద్ర నది నుంచి తొమ్మిది గ్రామాల బీరప్ప స్వాముల ఉత్సవ పల్లకీలను నడక మార్గంలో మారందొడ్డి గ్రామానికి చేర్చారు. అక్కడ ఊరేగించి గ్రామశివారులోని స్వామి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామంలోని పూజారి ఇంటి నుంచి కుంభం కాగును ఆలయానికి చేర్చి మొక్కులు చెల్లించుకున్నారు. నేడు (మంగళవారం) తొమ్మిది గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై దాడి

ఓర్వకల్లు : సార్వత్రిక ఎన్నికలు ముగిసి పది నెలల కావస్తున్నా.. గ్రామాలలో కూటమి నాయకుల దుశ్చర్యలు మాత్రం ఆగడంలేదు. మండలంలోని పూడిచెర్ల గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్న ఘటనే ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త శ్రీనివాసరెడ్డి కుమారుడు శశికుమార్‌రెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శశికుమార్ తన ఆటోలో ఆదివారం రాత్రి కర్నూలు నుంచి పూడిచెర్లకు వెళ్తున్న సమయంలో హైవేలోని హెచ్–8 హోటల్‌లో భోజనం చేయడానికి వెళ్లాడు. అదే సమయంలో గ్రామానికి చెందిన కూటమి మద్దతుదారులైన మహేష్, రామాంజనేయులు, శ్రీనివాసులు, రవి, శివకుమార్ హోటల్లో భోజనం ముగించుకొని బయటికి వెళ్తూ శశికుమార్‌తో గొడవకు దిగారు. మాటమాట పెరగడంతో శశికుమార్‌పై వారుదాడికి పాల్పడడంతో దెబ్బలు తగిలాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఓర్వకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సోమవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు శశికుమార్‌రెడ్డి

గాలీవాన బీభత్సం



విరిగిపడిన అరటి చెట్లు



నేలకొరిగిన ఉల్లి పంట

- వందల ఎకరాల్లో ఆస్తినష్టం
- నేలకొరిగిన అరటి, చెరకు తోటలు
- రాలిన మామిడి కాయలు
- ఆందోళనలో రైతన్నలు

ఓర్వకల్లు : మండలంలో సోమవారం సాయంత్రం గాలీవాన బీభత్సానికి వందలాది ఎకరాల్లో ఆస్తినష్టం సంభవించింది. మండలంలోని కాల్వ, హుసేనాపురం, సోమయాజులపల్లె, బ్రాహ్మణపల్లె, రామళ్లకోట, వెల్దుర్థి రహదారిలో గల వందల ఎకరాల మామిడి తోటలు పాక్షికంగా దెబ్బతినడంతో రైతులు ఆవేదనకు లోనయ్యారు. ఇందులో కాల్వ గ్రామానికి చెందిన ముల్లా షరీఫ్, రజాక్, సుల్తాన్, మహబూబ్‌సాహెబ్ తదితర రైతులు సాగు చేసిన ఉల్లి దెబ్బతినగా, చెరకు పంటలు నేలకొరిగింది. అరటి తోటలు విరిగిపడగా, మామిడి కాయలు నేలరాలాయి. పొలం గెట్ల వెంట వున్న చెట్లు దారులకు అడ్డంగా విరిగిపడడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఓ రైతు పొలంలో నిర్మించిన పశువుల షెడ్డులో అమర్చిన ఫ్యాన్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిసింది. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు స్పందించి విచారణ జరిపి, నష్టాలపై అంచనాలు తయారు చేసి, బాధిత రైతులకు తగిన న్యాయం చేయాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీవారి వసంతోత్సవం





క్రిష్ణదొడ్డిలో శ్రీవారికి చక్రస్నానం నిర్వహిస్తున్న పూజార్లు, కిటకిటలాడుతున్న గాజుల దుకాణం

సి. బెళగల్: మండల పరిధిలోని క్రిష్ణదొడ్డి గ్రామంలో కోన వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి, అమ్మవార్లను పూజారులు పల్లకీలో తీసుకెళ్లి గ్రామ శివారులోని బావిలో చక్రస్నానం చేయించారు.అనంతరం ఉత్సవమూర్తులను కొండపై ఉన్న ఆలయానికి చేర్చారు. సాయంత్రం శ్రీవారి, అమ్మవార్లకు గ్రామ పెద్దలు, ఉత్సవ నిర్వాహకులు వసంతోత్సవం నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఉత్సవం సందర్భంగా గ్రామంలో వివిధ ఆటబొమ్మలు, గృహోపకరణాలు, మిఠాయిల విక్రయ దుకాణాలు వెలిశాయి.

నేడు బండలాగుడు పోటీలు

కోనవేంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా క్రిష్ణదొడ్డి గ్రామంలో మంగళవారం జిల్లా స్థాయి ఎద్దుల పాల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. తొలి ఆరు స్థానాల్లో నిలిచే ఎద్ల యజమానులకు వరుసగా రూ.40వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.6వేలు, రూ.5 వేలు చొప్పున నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలలో పాల్గొనే వారు రూ.500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9502430615, 9527368826 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.



మిఠాయిల కొనుగోలు దృశ్యం

వైభవంగా పల్లకీ సేవ

బనగానపల్లె రూరల్: మండలంలోని యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి పల్లకీ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రుడు, అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం ఉమామహేశ్వరునికి అభిషేకం, అర్చన తదితర పూజలు చేశారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేసి పల్లకీలో కొలువుంచారు. ఆలయ ప్రాకారంలో ఊరేగించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కోడుమూరు, పాణ్యం
70750 09147 (కోడుమూరు),
70750 09185 (పాణ్యం)
Office mail : sakshiknladvt@gmail.com